ప్రజాజ్యోతి


వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

మంగళవారం 07-10-2025 పేజీలు : 6

వరంగల్ : స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ రావడంతోనే గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల వాతావరణం మొదలైంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో రెండు విడతల్లో ప్రాదేశిక ఎన్నికలు నిర్వహించడానికి అధికార యంత్రాంగం సిద్ధం చేస్తోంది. మొదట పరిషత్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఆశావాహులు ఆయా పార్టీల పెద్దల చుట్టూ టిక్కెట్ల కోసం తిరుగుతున్న సందర్భాలు ఒకవైపు కనిపిస్తుండగా మరోవైపు ఆయా పార్టీల అధిష్టానం సూచనల మేరకు పరిషత్ బరిలో గెలుపు గుర్రాలపై జిల్లా నాయకులు ఆరా తీస్తున్నారు. జిల్లాలోని 12 జడ్పీటీసీలు,123 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తయిన క్రమంలో అందుకు అనుగుణంగా గెలుపు అభ్యర్థుల ఎంపిక కోసం సర్వేలు నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ జిల్లా నాయకులు అభ్యర్థులను రంగంలో దింపే పనిలో నిమగ్నమయ్యారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు అభ్యర్థులపై ప్రధానంగా దృష్టి పెట్టారు. స్థానికంగా పలుకుబడి ఉన్న వారిని బరిలోకి దింపడానికి చర్చలు జరుపుతున్నారు. మరోవైపు బీఆర్ఎస్ స్థానిక ఎన్నికల్లో పట్టు నిలుపుకోవడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వంపై వివిధ అంశాలపై ఒత్తిడి పెంచే అవకాశం ఉంటుందని భావిస్తూ అభ్యర్థుల ఎంపికపై విభిన్న రీతిలో సర్వేలు చేశారు.

# 'స్థానిక' సందడి




## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయాలి

- రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు ఏడునూతల నిశిధర్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య
- మండల అధ్యక్షులు శ్రీనివాస్ అధ్యక్షతన సాగిన సభ

4 లో..



## గ్రీవెన్స్ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్
- వివిధ విభాగాలకు సంబంధించి 61 ఫిర్యాదుల స్వీకరణ
- ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన కమిషనర్

5 లో..



# బొమ్మపూర్ క్రాస్ వద్ద వాహన తనిఖీలు

**సిఐ వెంకటేశ్వర్లు**




**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని బొమ్మపూర్ క్రాస్ వద్ద సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై శశాంక్ ఆధ్వర్యంలో విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు.సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానాలు విధించారు. నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపిన త్రిబుల్ రైడ్,డ్రంక్ అండ్ డ్రైవ్ పై కఠిన చర్యలు ఉంటాయని సిఐ హెచ్చరించారు.ఈ తనిఖీల్లో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై శశాంక్ తో పాటు సివిల్ ఫోర్స్,మరియు సి ఆర్ పి ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత




**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ తహసిల్దార్ బీసీ సంఘాల నాయకులు వినతి పత్రం అందజేశారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన "రెడ్డి గాండ్ల" కులస్తులను బీసీలుగా పరిగణనలోకి తీసుకోవద్దని,వారు బీసీ కులాలకు చెందిన వారు కాదని,వారిని బీసీ కులాలకు అనర్హులను చేయాలని బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ ఐక్య వేదిక అధ్యక్షుడు సముద్రాల తిరుపతి,బీసీ కుల సంఘాల నాయకులు గడ్డం స్వామి,తడకల జగదీష్,తన్నీరు రాఘవేంద్ర,అడప మల్లయ్య, గుజ్జేటి శ్రీనివాస్,కడార్ల రాజబాపు,దాగం సంతోష్,రెబ్బ ప్రదీప్,తిప్పరి రవి, చెన్నూరి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి భరోసా

**చిట్యాల (ప్రజాజ్యోతి )అక్టోబర్ 6:** మండల కేంద్రానికి చెందిన జంగా శ్రీధర్ (కరాటే మాస్టర్) వారి తండ్రి జంగ భద్రయ్య ఇటీవల అనారోగ్యం తో మరణించగా సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముఖిరాల మధు వంశీ కృష్ణ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియపరిచి ఎల్లవేళలా కుటుంబాన్ని ఆదుకుంటానని మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి చిలుకల రాయకొమురు మాజీ ఎం పి టీ సి డబ్బేట అనిల్ యూత్ నాయకులు అల్లం రాజు తదితరులు పాల్గొన్నారు.



# మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

**బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మన్నుర్తి శ్రీకాంత్ యాదవ్**



**ఎల్కతుర్తి అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మన్నుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హుస్నాబాద్ కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎల్కతుర్తి బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ, రాబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి, ఎన్నికలలో 12 స్థానాలలో 12 స్థానాలు గెలవాలని ఎట్టి పరిస్థితుల్లో జడ్పిటిసి స్థానాన్ని కైవసం చేసుకోవాలని దాన్ని తగ్గట్టుగా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ప్రతి గ్రామంలో కేంద్ర ప్రభుత్వం చేసే అభివృద్ధిని వివరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తూ ప్రతి ఇంటింటికి ప్రచారం చేయవలసిందిగా మండల నాయకులకు కార్యకర్తలకు సూచించడం జరిగినది. అందరికీ ఇచ్చారు అవకాశం ఇచ్చారు బీజేపీకి ఇవ్వండి అవకాశం అనే నినాదంతో ముందుకెళ్లాలని ప్రతి గ్రామంలో అభివృద్ధి జరిగిందంటే భారతీయ జనతా పార్టీతోనే జరిగిందని కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పథకాలను ప్రతి గడపగడపకు ప్రచారం చేయాలని ఈ సందర్భంగా కార్యకర్తలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల మాజీ అధ్యక్షులు కుడితాడి చిరంజీవి, సీనియర్ నాయకులు కంచర్ల శంకరయ్య, జనగాని కృష్ణయ్య, తాజా మాజీ సర్పంచులు శక్తి కేంద్రం ఇన్చార్జీలు బూతు అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లోసూర్య తండా, ఏకె తండాలలో గులాబీ జెండా ఎగుర వేస్తాము

**ఎంపీటీసీ క్లస్టర్ ఇంచార్జ్, ఎస్టి యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూక్య సురేందర్ రాథోడ్**

**రాయపర్తి అక్టోబర్ 6 ప్రజా జ్యోతి :** ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులు పంపిణీరానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సూర్య తండా ఏకే తండాలలో కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి గులాబీ జెండా ఎగర వేస్తామనిఎస్టి యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎంపిటిసి క్లస్టర్ ఇంచార్జ్ సురేందర్ రాథోడ్ అన్నారు.రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం సూర్య తండా, ఏ కే తండా గ్రామలలోబీఆర్ఎస్ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి రాబోయే ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో స్థానిక సంస్థ ల ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు దిశగా అందరు కలిసి పనిచేయాలి అని నిర్ణయించారు.ఈ సమావేశం అనంతరం కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటి ఇంటికి తిరుగుతూ కార్డులను పంచి ఎన్నికల ప్రచారం కోసం వచ్చిన కాంగ్రెస్ నాయకులను ఈ కాంగ్రెస్ బాకీ కార్డు లను చూపించి ఈ హామీలు ఏమైయ్యాయి అని నిలదీయండి అని ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీ క్లస్టర్ ఇంచార్జి, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్‌లిల, మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోత్ జాజు నాయక్, మండల పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి, గ్రామ పార్టీ అధ్యక్షులు మునవత్ నారాయణ, హలవత్ రమేష్, మాజీ ఎంపీటీసీ మునవత్ వెంకన్న, పార్టీ ముఖ్య నాయకులు మాలోత్ వసుంధర్, మూడు రవీందర్, మునవత్ కిషన్, మూడు రవీందర్, హలవత్ జనార్దన్, ఆకారపు ఎల్లయ్య, విజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# అమ్మలగన్న అమ్మ మన దుర్గామాత

**- విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న బాదం ప్రవీణ్- అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన రైస్ మిల్లర్స్**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి)::** ములుగు జిల్లా మల్లంపల్లి మండలం రామచంద్రపురం గ్రామంలోఇటీవలనూతనంగానిర్మించినదుర్గామాతదేవాలయంలో సోమవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బాదం ప్రవీణ్ ముఖ్యఅతిథిగా హాజరై దుర్గామాత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ తో పాటు రైస్ మిల్లర్ అసోసియేషన్ కోశాధికారి ఎలగందుల మోహన్,ఉపాధ్యక్షుడుఅక్కలరగోత్తం,మహిపాల్‌రెడ్డి,దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.



అనంతరం గ్రామస్తులు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ తో పాటు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు.

# రేగొండ సర్పంచ్ బరిలో స్వతంత్ర అభ్యర్థిగా విద్యార్థి ఉద్యమకేరటం మైస సురేందర్



**రేగొండ ప్రజాజ్యోతి అక్టోబర్ 6:** యువతరాజకీయాల్లోకిరావాలనిప్రస్తుత సమాజం కోరుకుంటున్న తరుణంలో తాను రేగొండ ప్రజల అభీష్టం మేరకు రాబోవు ఎలక్షన్లలో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలవనున్నట్లు విద్యార్థి ఉద్యమ కెరటం మైస సురేందర్ పత్రిక ప్రకటనలో తెలియజేశారు.సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థి మైస సురేందర్ తాను 2009 సంవత్సరంలో ఎస్ఎఫ్ఐ మండల ప్రధాన కార్యదర్శిగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కి తన సేవలను అందించి అంగన్వాడి మరియు ఆశ వర్కర్ల యొక్క వేతనాల పెంపు కోసం రేగొండ మండల కేంద్రంలోని రిలే నిరాహార దీక్ష నిర్వహించడంములో ముఖ్య పాత్ర పోషించి,2015లో గ్రామ వార్డు సభ్యునిగా గెలుపొంది,రేగొండ టౌన్ ను మరింత అభివృద్ధి చేయాలని ఆలోచనతో రేగొండ గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి బరిలో నిలవనున్నారు.మైస సురేందర్ కు యువతతో పాటు ప్రజల్లో కూడా మంచి పేరు ఉండడం ఆయనకు కలిసివచ్చే అంశంగా పరిగణించవచ్చు.తాను ఇతర అభ్యర్థుల్లాగా ఇచ్చిన మాట మరువ బోనని యువతకు ప్రజలందరూ అవకాశం కల్పించి మంచి సమాజానికి తోడ్పడాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సిబ్బంది సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలి

**– జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**





**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాల్లో స్థానిక సంస్థలు ఎన్నికల నిర్వహణపై ఆర్వోలు, ఏఆర్వోలు, ఎంపీడీవోలు ఆల్ నోడల్ అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామినేషన్ నుండి లెక్కింపు వరకు సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు నామినేషన్ల దాఖలు, అర్హతలు, పరిశీలన, గుర్తులు కేటాయింపు, నామినేషన్ల ఉపసంహరణ, పోలింగ్ మెటీరియల్ పంపిణీ, కేంద్రాలు స్ట్రాంగ్ రూములు ఏర్పాటు తదుపరి ఎన్నికల నిర్వహణలో పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు తదితర అన్ని అంశాలపై ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది నిర్వహించాల్సిన కార్యక్రమాలపై దిషా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిష్పక్షపాతంగా ఎన్నికల నిబంధనల మేరకు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికలు ట్రాన్స్పరెన్సీ, సక్సెస్ ఫుల్ గా జరగాలని ఆయన స్పష్టం చేశారు. అనంతరం మాస్టర్ ట్రైనర్లు సిబ్బందికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, సహకార అధికారి వాలియా నాయక్, ఆడిట్ అధికారి మానస, డిఆర్డిఓ బాలకృష్ణ, డిఈఓ రాజేందర్, సిపిఓ బాబురావు, మత్స్యశాఖ అధికారి విజయకుమార్, అన్ని మండలాల ఎంపీడీవోలు మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

# మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో బీజేపీలో చేరికలు



**తరిగొప్పుల అక్టోబర్ 6 ప్రజాజ్యోతి :** ఈరోజు తరిగొప్పుల మండలంలోని బోతలపర్రే గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో యువకులు భారీగా బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ యువత దేశ భవిష్యత్తు అని, ప్రధానమంత్రి నరేంద్రమోడీ గారి సాహసోపేత నిర్ణయాలు, అభివృద్ధి కార్యక్రమాలు, దేశం పట్ల నిబద్ధతకు ఆకర్షితులై యువత బీజేపీ వైపు వస్తున్నారని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించి బీజేపీ బలం పెంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మూడావత్ రాజకుమార్, మాలోత్ రాజు, మూడవత్ వెంకన్న, ముడికే వీరస్వామి, భూక్య రాజు, భూక్య బిచ్చు, భూక్య రామస్వామి, ముండావర్ వీరన్న, ముండావర్ రాజన్న, ముండావర్ కుమార్, మౌర్య సంపత్ తదితరులు బీజేపీలో చేరారు. బూత్ అధ్యక్షుడు నునుగోప్పుల మహేష్ యాదవ్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు రాం నరసింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కొనిరాజు తదితరులు పాల్గొన్నారు.

# ముల్కనూర్ రెడ్డి సంఘం అధ్యక్షుడిగా రణధీర్ రెడ్డి



**భీమదేవరపల్లి: అక్టోబర్ 6(ప్రజా జ్యోతి):** భీమదేవరపల్లి మండలంముల్కనూర్ పట్టణ రెడ్డి సంఘం అధ్యక్షుడిగా పెంట పూర్తి రణధీర్ రెడ్డి ఆదివారంఏకగ్రీవంగాఎన్నికయ్యారు.గౌరవ అధ్యక్షులుగా అలిగిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా నరాల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పిన్నింటి నరేందర్రెడ్డి,సహాయకార్యదర్శిగాపల్లె ప్రమోద్ రెడ్డి,కోశాధికారిగా నరాల రాజిరెడ్డి,సహాయ కోశాధికారిగా గూటం భగవాన్ రెడ్డి ఎన్నికైనట్లు గ్రామ రెడ్డి సంఘం సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు పెంటపూర్తి రణధీర్ రెడ్డి మాట్లాడుతూగ్రామంలోని రెడ్డి సామాజిక వర్గంలోవెనుకబడినవారినిఆదుకునేందుకు పోరాడుతానని ,రెడ్డిల సంక్షేమం, ఐక్యతకు పని చేస్తా అన్నారు.

# తాళ్ల అజయ్ కి ఓయూ డాక్టరేట్



**చెన్నారావుపేట అక్టోబర్ 6( ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట(రాజీవ్ నగర్ కాలనీ) గ్రామానికి కి చెందిన తాళ్ల అజయ్ కి ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. మాజీ చరిత్ర విభాగాధిపతి,మాజీ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్, సోషల్ సైన్స్ డీన్, ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ఆర్కియాలజీ మ్యూజియం%డ% హెరిటేజ్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ అయిన రిటైర్డ్ ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాడి పర్యవేక్షణలో తెలంగాణ ఉద్యమంలో విద్యార్థుల పాత్ర (1956 - 2014) అనే అంశంపై పరిశోధన కొనసాగింది. పరిశోధన లో భాగంగా జాతీయ ఫెలోషిప్ ఐ సి ఎస్ ఎస్ ఆర్ (ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్) కి ఎంపికై డాక్టోరల్ ఫెలో గా పరిశోధన చేస్తూ జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పరిశోధన పత్రాలు సమర్పించారు, చెన్నారావుపేట రాజీవ్ నగర్ కాలనీకి చెందిన తాళ్ల యాకయ్య, కరుణశ్రీ దంపతుల కుమారుడైన అజయ్ పాఠశాల విద్య 10 వ తరగతి చెన్నారావుపేట జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాల లో, ఇంటర్మీడియట్ మహేశ్వర (ఎం.ఆర్), డిగ్రీ ఆచార్య కళాశాలలో పూర్తిచేసి ఉస్మానియా యూనివర్సిటీ పీ.జీకాలేజీలోఎం.ఎపూర్తిచేశాడు.ప్రస్తుతంఉస్మానియాయూనివర్సిటీలోఅ ధ్యాపకుడిగావిధులునిర్వహిస్తున్నాడు.మొదటి నుండి లిసామాజిక శాస్త్రాల విద్య అధ్యయనంతో పాటు చదువుకున్న జ్ఞానాన్ని ఆచరణలో పెట్టాలనే లక్ష్యంతో సామాజిక సమస్యల పరిష్కారంగా సామాజిక,రాజకీయ అంశాల పట్ల చురుగ్గా ఉంటూ అనేక సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహించారు.బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ (బిఎస్ఎఫ్)నాయకుడిగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు.గ్రామంలో భీమ్ సేన యూత్ ఏర్పాటుచేసి గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు చేశారు, దళిత శక్తి ప్రోగ్రాం (డి.ఎస్.పి) మండల అధ్యక్షుడిగా,విద్యార్థి విభాగం రాష్ట్ర కన్వీనర్ గా పనిచేశాడు.ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా సామాజిక తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ (ఎస్ టి ఎస్ ఏ) ను ఏర్పాటు చేసి ఎస్సీ వర్గీకరణ అమలు ఉద్యమం,ఎస్సీ ఎస్టీ బీసీ సామాజిక వర్గాల చైతన్య కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా బందు,మిత్రులు, గ్రామస్థులు పలువురు అభినందనలు తెలిపారు.

# అమరవీరుల ఆశయాల సాధననే వారికిచ్చే ఘన నివాళి

**యూపీఎన్ఎం రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న**

**ఘనంగా అమరజీవి కామ్రేడ్ పోనుగోటి చంద్రమౌళి సంతాప సభ**



. **చెన్నారావుపేట అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి):** అమరజీవీరుల త్యాగాలను ఆదర్శలను పునికి పుచ్చుకొని ఆశయాలను సాధించడమే వారికి ఇచ్చే ఘనమైన నివాళి అవుతుందని ఐక్య ప్రజా నాట్యమండలి ^ుపిఎన్ఎం) రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్నఅన్నారు.సోమవారం రోజు అమరజీవి కామ్రేడ్ పొనుగోటి చంద్రమౌళి సంతాప సభ స్థానిక పాపయ్యపేట గ్రామంలో మండల కన్వీనర్ జన్ను రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కన్నం వెంకన్న మాట్లాడుతూ సమాజంలో పెరిగిపోతున్న దోపిడిని వ్యతిరేకిస్తూ సమ సమాజ స్థాపన కోసం ఎర్ర జెండా పట్టుకొని శ్రమజీవులకు అండగా నిరంతరం పరితపిస్తూ కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ చూపిన బాటలో ముందుకు సాగిన అమరవీరుడు కామ్రేడ్ పొనుగోటి చంద్రమౌళి ధన్యజీవుడని అనేక నిర్బంధాలను కేసులను దెబ్బలను తట్టుకొని కుటుంబం కంటే పార్టీయే ఊపిరిగా సర్వం త్యాగం చేసిన గొప్ప యోధుడని అలాంటి అమరవీరుడి ఆశయ సాధన కోసం కార్యకర్త కృషి చేయాలని నీతిగా నిజాయితీగా వర్గ సామాజిక ఉద్యమాలను నిర్మించాలని తద్వారా పార్టీ నిర్మాణాన్ని విస్తరించేందుకు శక్తివంచన లేకుండా ప్రయత్నించాలని ఈ క్రమంలో వచ్చే ఒడుదుడుకులను తట్టుకొని నిలబడి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గాజుల వెంకటయ్య సొల్లేటి సీతారాములు అల్లి సాబ్ ఎండి గోరెమియా మొర్రి శీను పెరమాండ్ల ఎల్ల గౌడ్ అబ్బ దాసి అశోక్ బుడిగె నాగయ్య లతోపాటు అమరజీవి చంద్రమౌళి కుమారుడు కూతుర్లు కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయాలి

**- రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి**

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు ఏడునూతల నిశిధర్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య**

**- మండల అధ్యక్షులు శ్రీనివాస్ అధ్యక్షతన సాగిన సభ**



**రేగొండ ప్రజాజ్యోతి అక్టోబర్ 6ః** జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ మండలంలో భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా లుగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య,మండల ఇంచార్జీ,మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నే మొగిలి పాల్గొన్నారు.ఈ సమావేశంలో కీర్తి రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయాలనే లక్ష్యంతో ప్రతి కార్యకర్త కట్టుబడి పని చేయాలి. జడ్పిటిసి,ఎంపీటీసీ,సర్పంచులు, వార్డు సభ్యుల స్థాయిలో అధిక సంఖ్యలో బీజేపీ అభ్యర్థులు గెలవడం ద్వారా గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు బీజేపీ బలమైన పునాది ఏర్పడుతుందని పిలుపునిచ్చారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పేద మరియు మధ్యతరగతి ప్రజలకు ఆశాకిరణంగా నిలుస్తున్నాయని తెలిపారు.ఉజ్వల యోజన,ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన,జన ధన్,ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలు కోట్లాది కుటుంబాలకు లబ్ధి చేకూర్చాయని,ఈ కార్యక్రమాలను ప్రజలకు వివరించడం ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు.అనంతరం దమ్మన్నపేట గ్రామం నుంచి పలువురు బిఆర్ఎస్ పార్టీ నుండి బిజెపిలో చేరినవారికి కీర్తి రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారు మాజీ ఉప సర్పంచ్ బత్తుల నరసయ్య,వార్డు మెంబర్ చీర శ్రీనివాస్,కటంగూరి శ్రీనివాస్,గురిశెట్టీ భద్రయ్య,బాలాజీ ,రాజు తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల్లో బీజేపీ ప్రభుత్వంపై నమ్మకం పెరగడానికి కార్యకర్తలే మూలం,గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయివరకు బీజేపీ బలపాటును విస్తరించాలి.ప్రతి గ్రామంలో బీజేపీ పతాకం ఎగురుతూ ఉండేలా కృషి చేస్తే మాత్రమే తెలంగాణలో పార్టీ బలపడుతుందని కార్యకర్తలను ఉత్సాహపరిచారు.బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఈరోజు దేశవ్యాప్తంగా ప్రజల మన్ననలు పొందుతోంది,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి మార్గంలో దూసుకుపోతోంది,తెలంగాణలో కూడా బీజేపీ పట్ల ప్రజల్లో విశ్వాసం పెరుగుతోంది.ప్రతి కార్యకర్త ఈ విశ్వాసాన్ని మరింత బలపరచాలన్నారు.గ్రామ స్థాయిలో కార్యకర్తలే పార్టీకి మూలధనం,మీ కృషి వల్లే పార్టీ బలపడుతుంది,ప్రతి బూత్ స్థాయిలో బీజేపీ బలం పెరగాలని,స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బీజేపీ గెలుపు పతాకం ఎగురవేయడం మనందరి లక్ష్యంగా ఉండాలన్నారు.తెలంగాణలో బీజేపీ వేగంగా విస్తరిస్తోందని,ప్రతి మండలంలో పార్టీ శక్తిని పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు.మోదీ గారి సంకల్పాలు గ్రామస్థాయికి చేరాలంటే మనం అందరం ఒక జట్టుగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు,జిల్లా ఉపాధ్యక్షులు దాసరి తిరుపతి రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శిలు రవికిరణ్,పెండ్యాల రాజు,కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పొల్సాని తిరుపతి రావు,బిజెవైయం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిఫ్,జిల్లా నాయకులు సుంకరి మనోహర్,బుచ్చిరెడ్డి మండల ప్రధాన కార్యదర్శిలు దయ్యాల కిరణ్,తూర్పటి మల్లేష్,మండల నాయకులు సత్తెనపల్లి శ్రీధర్,గన్ రెడ్డిలింగారెడ్డి,బింగి శ్రీను,శివక్రిష్ణ,సాదు దేవేందర్,మల్లయ్య,శివ రాజు,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాల్లో బందోబస్తు విధులను ఆటంకపరచిన వ్యక్తుల అరెస్టు

**దామెర, అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి):** దసరా ఉత్సవాల్లో పోలీస్ బందోబస్తు విధులను ఆటంకపరచిన వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపారు. సీఐ రంజిత్ రావు తెలిపిన వివరాల ప్రకారం.. దసరా పండుగ రోజు దామెర గ్రామంలో పూజా కార్యక్రమం జరుగుతుండగా దామెర గ్రామానికి చెందిన దామెర ఆనందం, అతని ఇద్దరు కొడుకులు దామెర శాంతి రాజ్, దామెర పృథ్వి రాజ్ అను ముగ్గురు వ్యక్తులు మద్యం త్రాగి పూజ కార్యక్రమం వద్దకు వచ్చి న్యూసెన్స్ చేసి ఎస్సై, పోలీస్ సిబ్బంది విధులకు ఆటంకపరచగా అదే రోజు వారి ముగ్గురి పై కేసు నమోదు చేశామన్నారు. కాగా, సోమవారం పై ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్టు




శాయంపేట సీ.ఐ. రంజిత్ రావు తెలిపారు.

# ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే సహించేసి లేదు

**రౌడీ షీటర్లకు దామెర ఎస్ఐ కౌన్సిలింగ్**

**దామెర, అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి):** ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే సహించేసి లేదని దామెర ఎస్ఐ కొంక అశోక్ హెచ్చరించారు. సోమవారం మండలంలోని రౌడీ షీటర్లకు, సస్పెక్ట్ కాండిడేట్స్ కు దామెర ఎస్ఐ కౌన్సిలింగ్ ఇచ్చారు. స్థానిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని, ఎవరైనా ఎన్నికల నియమావళి



ఉల్లంఘిస్తే వారిపై చట్ట ప్రకారంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సంగెం ఎస్సైఎంపిడిఓను కలిసిన హైకోర్టు అడ్వకేట్ తీగల రాజేష్ గౌడ్



**సంగెం,అక్టోబర్06(ప్రజాజ్యోతి):** మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ హైట్రిక్ ప్రజానేత దివంగత క్రీ.శే.తీగల రవీందర్ గౌడ్ తనయుడు హైకోర్టు అడ్వకేట్ తీగల రాజేష్ గౌడ్ సోమవారం రోజున సంగెం మండలానికి ఎస్సైగా నూతనంగా వచ్చిన వంశీకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి మెమెంటో అందజేశారు.అనంతరం మండల ఎంపీడిఓ రవీందర్ ను కలిసి తన లా బుక్ ను అందజేశారు.

# గుడుంబా పట్టివేత

**శాయంపేట అక్టోబర్ 6 ప్రజా జ్యోతి:** ప్రభుత్వ నిషేధిత గుడుంబా ను పట్టుకున్న ఎస్ఐ పరమేశ్వర్ వారు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం మండలంలోని సూర్యానాయక్ తండా గ్రామం లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అజ్మీరా రాజు ఇంటి వద్ద గుడుంబా అమ్ముతున్నాడానే నమ్మదగిన సమాచారం మేరకు తన ఇంటికి వెళ్లి చూడగా వారింట్లో గుడుంబా అమ్ముతూ కనిపించడంతో వెంటనే పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి 22 లీటర్ల గుడుం బాను స్వాధీనం చేసుకొని ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు. ఎవరైనా గుడుంబాను అమ్మితే కఠిన చర్యలు తప్పవని తెలిపారు.

# రామచంద్రపురం కెసిఆర్ డబల్ బెడ్రూమ్ ఆదర్శ కాలనీనూతన అధ్యక్షునిగా ముదురుకోల సందీప్



**సంగెం,అక్టోబర్06(ప్రజాజ్యోతి):** మండలంలోని రామ చంద్రపురం కేసీఆర్ ఆదర్శ కాలనీ నూతన అధ్యక్షునిగా ముదురుకోలా సందీప్,ను ఎన్నుకోవడం జరిగింది. కాలనీలో ఎలాంటి అవాంఛనీయసంఘటనలు జరగకుండా,కాలనీవాసులకు అందుబాటులో ఉంటానని చెప్పడం జరిగింది.ఈ ఆదర్శ కాలనీ ఉపాధ్యక్షుడిగా వేల్పుల అనిల్,ప్రధాన కార్యదర్శిగా చిదురాల రారాజు, కార్యవర్గ సభ్యులుగా నరసయ్య, బుట్టిరాజ్ కుమార్, రుద్రయ్య, నిరంజన్,రాజు, దేవదాస్, కరుణాకర్, కమిటీ సభ్యులు కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో బీజేపీని గెలిపించాలి

**చిట్యాల( ప్రజాజ్యోతి)అక్టోబర్ 6ః** రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బిజెపిని గెలిపించాలని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక మండల కేంద్రంలోని మండల పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.



కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి జిల్లా అధ్యక్షులు ఏడు నూతల నిషిత రెడ్డి లు హాజరయ్యారు అనంతరం వారు ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామపంచాయతీలో బిజెపి జెండా ఎగరవేయాలని ప్రతి కార్యకర్త కట్టుబడి పని చేయాలని జడ్పిటిసి ఎంపిటిసి సర్పంచులు వార్డ్ మెంబర్లు స్థాయిలో అధిక సంఖ్యలో బిజెపి అభ్యర్థులు గెలవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పేద మధ్యతరగతి ప్రజలకు ఆశా కిరణంగా నిలుస్తున్నాయని తెలిపారు ఉజ్వల యోజన, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, జన్ ధన్ ఆయుష్మాన్ భారత్, వంటి పథకాలు కోట్లాది మంది కుటుంబాలకు లబ్ధి చేకూర్చాయని ఈ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని ప్రతి కార్యకర్త బాధ్యతయుతంగా బిజెపి పార్టీని బలోపేతం చేయడం కోసం కృషి చేయాలని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వం లో దేశం అభివృద్ధి మార్గంలో దూసుకెళ్తుందని అన్నారు. గ్రామస్థాయిలో కార్యకర్తలే పార్టీకి మూలధనం అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు తీగల జగ్గయ్య బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గలీఫ్ ఉపాధ్యక్షులు గొర్రె శశి కార్యదర్శి సుదగాని శ్రీనివాస్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి మైదం శ్రీకాంత్ రావుల రాకేష్ శక్తి కేంద్ర ఇంచార్జ్ లు బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన బి ఆర్ ఎస్ నాయకులు



**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 06:** గణపురం మండలం కొండాపూర్ గ్రామం లో మామిడి పెద్ద రాజయ్య, నగరంపల్లి గ్రామం లో మేకల సలేంద్రం ధర్మారావుపేట గ్రామం లో పూజారి మల్లయ్య మృతి చెందగ వారి కుటుంబ సభ్యులనుపరామర్శించిన బి అర్ స్ మండల పార్టీ అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు రామంచ భద్రయ్య గంధం ఉధాకర్ నాయకులు మద్దెల అశోక్ చాడకిష్ట స్వామి గండు శ్రీధర్ ఆకుల తిరుపతి గ్రామ కమిటీ ప్రెసిడెంట్ ఆకుల రాజకుమార్ పోతుల విజేందర్ తిప్పని విష్ణు ఆకుల వీరాస్వామి బండారి మహేందర్ మంగ రాజు మల్లారపు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు

## గీతపారిశ్రామిక సహకార సంఘము అధ్యక్షుడుగా మార్క మొగిలి గౌడ్

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 06:** గణపురం గీతాపారిశ్రామిక సహకార సంఘం నూతన అధ్యక్షుడిగా మార్క మొగిలి గౌడ్ ఎన్నికఅయ్యారు మొగిలి మాట్లాడుతూ సంఘము కోసం కృషి చేస్తా అన్నారు ఆయనతో పాటు ఉపాధ్యక్షునిగా మార్క రవీందర్ గౌడ్, డైరెక్టర్లు గా ఆరెల్లి కుమారస్వామి గౌడ్, మండ రవి కుమార్ గౌడ్, దిండు భద్రయ్య గౌడ్, మండ అశోక్ గౌడ్, ఉయ్యాల బిక్షపతి గౌడ్, బత్తిని విష్ణు గౌడ్, పోషాల రాజయ్య గౌడ్ ఎన్నికయ్యారు.



## గ్రీవెన్స్ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్
- వివిధ విభాగాలకు సంబంధించి 61 ఫిర్యాదుల స్వీకరణ
- ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన కమిషనర్


**వరంగల్ సిటీ, అక్టోబర్ 6 (ప్రజాజ్యోతి):** గ్రీవెన్స్ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కరార్థమై ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇంజనీరింగ్ 18, హెల్త్ మరియు సానిటేషన్ 07, ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ) 06, టౌన్ ప్లానింగ్ 29, నీటిసరఫరా 01 మొత్తం 61 ఫిర్యాదులు స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్



చంద్రశేఖర్, సిఏంహెచ్ఓ డా.రాజారెడ్డి, ఎస్ఈ సత్యనారాయణ, డిఎఫ్ఓ శంకర్ లింగం, సిహెచ్ఓ రమేష్, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ లు రవీందర్, సమ్మయ్య, పన్నుల అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి బాకీ కార్డు ను అందజేసిన

## బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి




**టేకుమట్ల అక్టోబర్ 6 ప్రజాజ్యోతి న్యూస్ :** మండలంలోని రామకిష్టాపూర్(టి) గ్రామం మరియు టేకుమట్ల మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి కాంగ్రెస్ బాకీ కార్డు లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పాల్గొని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరు గ్యారెంటీల పేరుతో అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మళ్ళీ గ్రామాల్లోకి వస్తే వారు ఇచ్చిన హామీలను అమలు చేయాలనీ నిలదీయండి.వృద్ధాప్య,వితంతు పెన్షన్లు 2000 నుండి 4000 ఇస్తానని ఇప్పటి వరకు ఇయ్యలేదని వికలాంగులకు 6000 ఇస్తామని,ప్రతి మహిళకు 2500 ఇస్తామని,అదేవిధంగా రైతు భరోసా 15000 ఇస్తామని ఇవ్వలేదని కల్యాణ లక్ష్మి పథకం ద్వారా లక్ష రూపాయలు తో పాటు తులంబంగారం,చదువుకునే పిల్లలకు స్కూటీలు ఫ్రీగా ఇస్తామని ఇవ్వలేదని రైతు రుణమాఫీ పూర్తిగా చేయలేదని సన్న వడ్లకు బోనస్ ఇవ్వలేదని కాంగ్రెస్ పార్టీ నాయకులను గ్రామాల్లోనిలదీయాలని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచార ఆర్భాటాలు తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు.నేటికీ రాష్ట్రంలో ఎరువుల కొరత ఉందని కాంగ్రెస్ పార్టీకి రైతుల ఉసురు తాకుతుందన్నారు.సబ్బండ వర్గాల ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై సమర శంఖారావం పూరించడానికి సిద్ధంగా ఉన్నారని. ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగురుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్ల రవిగౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకునూరు తిరుపతి, మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి,బందెల స్నేహలత నరేష్,ఎంపిటిసి ఆది సునీత రఘు, పోతనవేణి ఐలయ్య, వెంకటేశ్వర్ల రెడ్డి,మాజీ సర్పంచులు నేరెళ్ల శ్రీనివాస్,ఉద్దమారి మహేష్,రవీందర్,రాజయ్య,మండల యూత్ అధ్యక్షులు ఎండి అక్రమ్,ఇండ్ల మల్లేష్, ఎంబడి రాజు,నిమ్మల స్వామి,అరుణ్,బోనాల సతీష్,తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేయడం తథ్యం

### -మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్



**పర్వతగిరి, అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి):** ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన పర్వతగిరి మండలగడ్డ పై బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని ఆ పార్టీ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు అన్నారు.మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ బాకీ కార్డుల రూపంలో వినూత్న ప్రచారం చేసి, బోగస్ హామీలు ఆశ పెట్టి ప్రజలతో ఓట్లు వేపించుకొని, అధికారంలోకి వచ్చాక హామీలు తుంగలో తొక్కి, ఇప్పుడు మళ్లీ ఓట్ల కోసం వచ్చిన కాంగ్రెస్ నాయకులను గత హామీలు ఏమయ్యాయి అని నిలదీయాలని తెలిపారు.మండలంలోని కల్లెడ, వడ్లకొండ,సోమారం,చౌటపెల్లి, కొంకపాక, దౌలత్ నగర్ గ్రామాలలో పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో స్థానిక ఎన్నికలు ఎంపీటీసీ ఎన్నికల సన్నాహక సమావేశం ఆయా గ్రామ ఎంపీటీసీ ఇంచార్జిలతో నిర్వహించి బీఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీ బరిలో ఉన్న ఆశావాహుల పేర్లు సేకరించడం జరిగిందని తెలిపారు.సర్వే ప్రకారమే అభ్యర్థులకు టికెట్టు కేటాయింపు ఉంటుందని,బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించిన అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించే దిశగా అందరూ కృషి చేయాలని తెలిపారు..పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్క కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎయంసి వైస్ చైర్మన్ జీతేందర్ రెడ్డి,ఎయంసి మాజీ డైరెక్టర్ యుగేందర్ రావు,జిల్లా రైతు బంధు మాజీ సభ్యులు చింతపట్ల సోమేశ్వర్ రావు,మాజీ మండల రైతు కోఆర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, మాజీ సర్పంచ్ లు, సంపెల్లి పరమేశ్వరరావు, గొనె సంపత్,ఏర్పుల శ్రీనివాస్ , అమడగని రాజు యాదవ్,సోషల్ మీడియా నాయకులు బోట్ల భాస్కర్,చిన్నపెల్లి అజయ్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయము

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 06:** మంగళవారం రోజున 33కేవీ పెద్దాపూర్ ఫీడర్ లో విద్యుత్ లైన్ మరమత్తులు చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమం జరుగు తున్నాయి, కావున ఉదయం 09:00 గంటల నుండి మధ్యానం 1:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం జరుగును, కావున కొండపూర్ పెద్దపూర్ సబ్ స్టేషన్ పరిది లోని విద్యుత్ వినియోగ దారులు సహకరించగలరని విద్యుత్ ఏఈ వెంకటరమణ తెలిపారు.

## చెల్పూర్ మాజీ సర్పంచ్ ను పరామర్శించిన

### -మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 06:** గణపురం మండలం చెల్పూర్ గ్రామ మాజీ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు మాతృమూర్తి కీ శే శారదా గారు మృతి చెందగా సోమవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు గొట్టేముక్కుల కేశవరావు బిఅర్ స్ గణపురం మండల అధ్యక్షుడు మోత కర్ణాకర్ రెడ్డి భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు జిల్లా నాయకులు ఐలోని రామచంద్రారెడ్డి దాసరి రవీందర్ పటేల్ తోట శ్రీను పటేల్ ఉడుత సాంబయ్య యాదవ్ పెంచాల రవీందర్ పటేల్ జిల్లా యూత్ నాయకులు గాజర్ల చింటూ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయాలి

-రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తిరెడ్డి



**టేకుమట్ల అక్టోబర్ 6 ప్రజాజ్యోతి న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గంలోని బిజెపి పార్టీ టేకుమట్ల మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజ్ గౌడ్ అధ్యక్షతన బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించినారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తిరెడ్డి,జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి హాజరైనారు.కీర్తిరెడ్డి మాట్లాడుతూ “రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయాలనే లక్ష్యంతో ప్రతి కార్యకర్త కట్టుబడి పని చేయాలని,జడ్పీటీసీ, ఎంపీటీసీ,సర్పంచులు,వార్డు సభ్యుల స్థాయిలో అధిక సంఖ్యలో బీజేపీ అభ్యర్థులు గెలవడం ద్వారా గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు బీజేపీ బలమైన పునాదిఏర్పడుతుంది,”అని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పేద మరియు మధ్యతరగతి ప్రజలకు ఆశాకిరణంగా నిలుస్తున్నాయని తెలిపారు.ఉజ్వల యోజన,ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన,జన ధన్,ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలు కోట్లాది కుటుంబాలకు లబ్ధి చేకూర్చాయని, ఈ కార్యక్రమాలను ప్రజలకు వివరించడం ప్రతి కార్యకర్త బాధ్యత అని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి మాట్లాడుతూభారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి మార్గంలో దూసుకుపోతోంది. తెలంగాణలో కూడా బీజేపీ పట్ల ప్రజల్లో విశ్వాసం పెరుగుతోంది. ప్రతి కార్యకర్త ఈ విశ్వాసాన్ని మరింత బలపరచాలి అని అన్నారు.గ్రామ స్థాయిలో కార్యకర్తలే పార్టీకి మూలధనం.మీ కృషి వల్లే పార్టీ బలపడుతుంది.ప్రతి బూత్ స్థాయిలో బీజేపీ బలం పెరగాలని, స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బీజేపీ గెలుపు పతాకం ఎగురవేయడం మనందరి లక్ష్యంగా పనిచేయాలని అన్నారు.తెలంగాణలో బీజేపీ వేగంగా విస్తరిస్తోందని, ప్రతి మండలంలో పార్టీ శక్తిని పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు.మోదీ సంకల్పాలు గ్రామస్థాయికి చేరాలంటే మనం అందరం ఒక జట్టుగా పనిచేయాలి అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు,జిల్లాప్రధాన కార్యదర్శి పెండ్యాల రాజు,సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, దేశెట్టి గోపాల్,మండల ప్రధాన కార్యదర్శులు బండారి సమ్మయ్య,గాజుల అజయ్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దుగ్యాల రామచంద్ర రావు, జిల్లా కౌన్సిల్ మెంబర్ నాంసాని రమేష్,సోషల్ మీడియా కన్వీనర్ దేశెట్టి సునీల్,మండల నాయకులు జిల్లా నాయకులు వివిధ గ్రామాల భూత అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా పంపిణీ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**యూరియా పంపిణీ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), అక్టోబర్ 06:-** వ్యవసాయ అవసరాల కోసం రైతులకు యూరియా పంపిణీ అంశంలో అక్టోబర్ నెలాఖరు వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో యూరియా లభ్యత, పంపిణీ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వ్యవసాయ అవసరాలకు యూరియా పంపిణీ సంబంధించి పిక్ డిమాండ్ సమయం ముగిసిందని, అధికారులు రిలాక్స్ కాకుండా అక్టోబర్ నెలాఖరు వరకు అప్రమత్తంగా ఉంటూ పెండింగ్ డిమాండ్ కు రైతులకు ఎటువంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.మన జిల్లా నుంచి స్టాకు పక్క జిల్లాలకు అక్రమంగా తరలి పోకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు సజావుగా జరిగే దిశగా వ్యవసాయ శాఖ తరపు నుంచి పటిష్ట కార్యాచరణ వ్యవసాయ విస్తరణ అధికారుల వారీగా సిద్ధం చేసి పెట్టుకోవాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ సహాయ సంచాలకులు అంజనీ , శ్రీనాథ్, మండల వ్యవసాయ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన ఆస్పత్రిలో న్యాయ సహాయ కేంద్రం ప్రారంభం

**కరీంనగర్,అక్టోబర్ 06, (ప్రజాజ్యోతి):** జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో న్యాయ సహాయ కేంద్రాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే. వెంకటేష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జాతీయ న్యాయ సేవా అధికారి సంస్థ ప్రవేశపెట్టిన మాదక ద్రవ్యాల అవగాహన,వెల్నెస్ నావిగేషన్ పథకంలో భాగంగానే ఈ న్యాయ సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మాదకద్రవ్యాలు లేదా మద్యానికి బానిసైన వారు, వారి కుటుంబ సభ్యులు ఎటువంటి న్యాయ సమస్య ఎదుర్కొన్నా ఇక్కడ సహాయం పొందవచ్చని ఆయనే ఎర్కొన్నారు.కేంద్రంలో ప్రజలకు న్యాయ సలహాలు అందించడానికి ఒక న్యాయవాది, ఒక పారా లీగల్ వాలంటీర్నునియమించినట్టు వివరించారు. మద్యానికి, మాదక ద్రవ్యాలకు బానిసలై జీవితాలను పాడు చేసుకోవద్దని రోగులకు, బంధువులకు సూచించారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ పర్యవేక్షణ అధికారి వీరారెడ్డి, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మహేష్, మానసిక రోగుల విభాగ అధిపతి అజయ్ కుమార్, ఇతర వైద్యులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక





**కోనరావుపేట:అక్టోబర్.06( పజాజ్యోతి):** కోనరావుపేట మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గన్నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా రొక్కం దేవారెడ్డి,ప్రధాన కార్యదర్శిగా జొన్నల రాజేందర్ గౌరవ అధ్యక్షులుగా మల్యాల ప్రసాద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్ననారు. ఉపాధ్యక్షులుగా కస్తూరి తిరుపతిరెడ్డి,దుంపటి నాగరాజు,గొర్రె సుధాకర్, ఎల్లే శ్రీనివాస్,ముఖ్య సలహాదారు దప్పుల కరుణాకర్, కోశాధికారిగా తాళ్లపల్లి దిలీప్, సంయుక్త కార్యదర్శి దండు దేవేందర్,గండి నరేష్,కార్యవర్గసభ్యులు తడుక శ్రీనివాస్,దప్పుల నరేష్, ఎర్రవెల్లి నరేష్,మందల సంజీవ్,సాసల గంగాధర్ మార్యల కిషన్ గుప్తా పర్శురాములు,తాళ్లపల్లి శ్రీకాంత్,సాసాల సురేష్,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రెస్ క్లబ్ సభ్యులకు ధన్యవాదములు తెలిపారు. అదేవిధంగా మండలంలో అధికారులు, రాజకీయ నాయకులు, ప్రజలు మాకు సహకారం చేయాలని కోరారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తున్న ఆ ర్థులైన విలేఖర్లకు ప్రభుత్వ విఫ్ ఆది శ్రీనివాస్ ఇళ్ల స్థలాలు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని అయన

# రైతులకు బోనస్ డబ్బులు చెల్లించండి

**ముస్తాబాద్ అక్టోబర్ 6 ( ప్రజా జ్యోతి ):** మద్దికుంట గ్రామంలో సిపిఐ గ్రామ శాఖ సమావేశం కంచర్ల శ్రీనివాస అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ జండా ఆవిష్కరణను సిపిఐ జిల్లా నాయకుడు గుంటి వేణు ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత యాసంగిలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో 44 మంది రైతుల నుండి రెండు లక్షల 70 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలు కొన్నారు దీనికి కాంగ్రెస్ గవర్నమెంట్ సన్న రకం వాటిలో ధాన్యానికి ఆ ధాన్యాన్ని పండించిన రైతులకు బోనసుగా ఒక్కొక్క క్వింటాలకు 500 రూపాయలు బోనసిస్తామని చెప్పడం మూలంగా రైతాంగం బోనసులు నమ్ముకొని ప్రభుత్వం పైన విశ్వాసంతో వేలాది ఎకరాలలో సన్న రకం ధాన్యాన్ని పండించి ప్రభుత్వానికి అమ్మారు సన్న రకం ధాన్యానికి బోనస్ గా రాజన్న సిరిసిల్ల జిల్లాలో నాలుగు కోట్ల 62 లక్షల రూపాయలు రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సి ఉంది కానీ ఇప్పటివరకు ఆ డబ్బులు చెల్లించకపోవడం ప్రభుత్వం పైన తీవ్రమైన వ్యతిరేకత పెరుగుతుంది తెలంగాణ వ్యాప్తంగా రేషన్ షాపుల ద్వారా పేదలకు సన్న రకం బియ్యాన్ని పంపిణీ చేయడానికి కాంగ్రెస్ సర్ గారు ప్రయత్నం మంచిదే కానీ రైతాంగం పండించిన ధాన్యానికి బోనసి ఇవ్వకపోతే నమ్ముకొని పంటలు పండించిన రైతాంగం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉన్నది తక్షణమే రైతులకు చెల్లించాలించిన బోనస్ డబ్బులు అయినా నాలుగు కోట్ల 62 లక్షల రూపాయలను వెంటనే చెల్లించి రేపు స్థానికంగా జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో పోటీ చేయాలని లేని పక్షంలో కాంగ్రెస్ గవర్నమెంట్ కు రైతాంగం యొక్క వ్యతిరేకతను రుచి చూడాల్సి ఉంటుంది ఈ సమావేశంలో బాబు రాజేందర్ శంకర్ బాలయ్య మల్లయ్య రాజేందర్ కమలాకర్ చందు రాజేందర్ బాలరాజు కనకయ్య ప్రభాకర్ మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

